పాడవోయి భారతీయుడా.. ఆడిపాడవోయి విజయగీతికా..||2|| పాడవోయి భారతీయుడా..
నేడే స్వాతంత్ర్యదినం వీరుల త్యాగఫలం ||2||
నేడే నవోదయం నీదే ఆనందం ఓ....
పాడవోయి భారతీయుడా.. ఆడిపాడవోయి విజయగీతికా.. పాడవోయి భారతీయుడా..

ఓ...స్వాంతంత్ర్యం వచ్చెననీ సభలే చేసి సంబరపడగానే సరిపోదోయి ||2||
సాధించిన దానికి సంతృప్తిని పొంది అదే విజయమనుకుంటే పొరపాటోయి
ఆగకోయి భారతీయుడా.. కదలి సాగవోయి ప్రగతి దారులా... ||2|| ఆగకోయి భారతీయుడా..

ఆకాశం అందుకొనే ధరలొక వైపు అదుపు లేని నిరుద్యోగం ఇంకొక వైపు ||2||
అవినీతి బంధుప్రీతి చీకటి బజారు అలముకున్న నీ దేశం ఎటు దిగజారు
కాంచవోయి నేటి దుస్తితి ఎదిరించ వోయి ఈ పరిస్థితి ||2|| కాంచవోయి నేటి దుస్తితి

పదవి వ్యామోహాలు కులమత భేదాలు బాషా ద్వేషాలు చెలరేగే నేడు ||2||
ప్రతి మనిషి మరియొకని దోచుకునే వాడే.. ||2||
తన సౌఖ్యం తన భాగ్యం చూసుకునే వాడే
స్వార్ధమే అనర్ధ కారణం అది చంపుకొనుటె క్షేమదాయకం ||2|| స్వార్ధమే అనర్ధ కారణం
సమసమాజ నిర్మాణమే నీ ధ్యేయం.. నీ ధ్యేయం.. సకల జనుల సౌభాగ్యమే నీ లక్ష్యం.. నీ లక్ష్యం
సమసమాజ నిర్మాణమే నీ ధ్యేయం..సకల జనుల సౌభాగ్యమే నీ లక్ష్యం.. ||2||
ఏక దీక్షతో గమ్యం చేరిననాడే లోకానికి మన భారతదేశం అందించునులే శుభసందేశం
లోకానికి మన భారతదేశం అందించునులే శుభసందేశం ||3||


Contributed By: Narayana Swamy
www.telugulyrics.org